W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

4-5-2025





## కోయగూడెంలో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ట

**పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య - లక్ష్మి**

టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామంలో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే దంపతులు కోరం కనకయ్య - లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ - ఉమా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

02



02

## అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదు

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

నగర అభివృద్ధిలో రాజీపడేది లేదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం నగరంలోని 49 వ డివిజన్ మామిల్లగూడెంలో రూ. 60 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసిరోడ్లు, స్మార్ట్ డ్రైన్లు, 7వ డివిజన్ టేకులపల్లిలో రూ. 40.40 లక్షల వ్యయంతో నిర్మించనున్న స్మార్ట్ డ్రైన్, కల్వర్ట్ నిర్మాణ పనులకు మంత్రి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి శంకుస్థాపన చేశారు.



08

## రెసిడెన్షియల్ స్కూల్స్.. దేశానికి రోల్ మోడల్

**ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**


దేశం గర్వించే స్థాయిలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయలు మంజూరు చేసిందని వెల్లడించారు.

# అండగా ఉంటాం

ఖమ్మం, మహా

**ఉద్యోగులను కాపాడుకోవడం మా భాద్యత**

- అధైర్యపడి పెడదారి పట్టవద్దని సూచన
- సమస్యల పరిష్కారానికి కృషి
- ఉద్యోగ సంఘ నాయకులతో భట్టి



అధికారంలో ఉన్న లేకున్నా ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులే తమకు వెన్నుదన్ను అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. శనివారం ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో తనను కలిసిన ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులనిద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారం శాశ్వతం కాదని తామెల్లప్పుడు ఉద్యోగుల పక్షాన ప్రజల పక్షాన ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా కృషి చేస్తామన్నారు.



04

# అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

- రిటైనింగ్ వాల్ నిర్మాణం సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి
- రైతులకు ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు
- పర్యాటక అభివృద్ధి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలి
- ఖమ్మం ఖిల్లా రోప్ వే రోడ్డు సాధ్యమైనంత విస్తరించాలి
- జూన్ 2026 వరకు ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు పూర్తి
- మట్ల అర్బన్ పార్క్, పర్యాటక అభివృద్ధి పనులపై సమీక్షించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయడం పట్ల అధికారులు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి ధాన్యం కొనుగోలు, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, జాతీయ రహదారుల పురోగతి, వెలుగు మట్ల అర్బన్ పార్క్, పర్యాటక అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో నిపుణుల కమిటీ సూచనల ప్రకారం చేసిన డిజైన్ మార్పుల మేరకు మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కాగా జరగాలని, రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఖమ్మం నగర వాసులు మరోసారి ఇబ్బందులకు గురి కావద్దని ముఖ్యమంత్రిని ఒప్పించి నిధులు మంజూరు చేశామని, పనులు నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా చూడాలని మంత్రి ఆదేశించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద సేకరించిన భూములను అభివృద్ధి చేసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు అందించేలా రైతులతో చర్చలు జరపాలని మంత్రి తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి స్థాయిలో నిర్మించాలని, రెండు వైపుల నుంచి ప్రణాళికాబద్ధంగా పని జరగాలని అన్నారు. 3 లక్షల 50 వేల క్యూసెక్కుల వరద ఉధృతి తట్టుకునేలా 8.5 కిలోమీటర్లకు పైగా రిటైనింగ్ వాల్ రెండు వైపులా పూర్తి చేయాలని, ఇప్పటి నుండి సంవత్సర కాలంలోగా పనులు పూర్తి కావాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, ఏజేన్సీ అదనపు బృందాలు ఏర్పాటు చేసి పనులు చేయాలని అన్నారు.

### అభివృద్ధిలో రాజీపడేది లేదు

నగర అభివృద్ధి లో రాజీపడేది లేదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం నగరంలోని 49 వ డివిజన్ మామిల్లగూడెం లో రూ. 60 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసిరోడ్లు, స్మార్ట్ డ్రైన్ లు, 7వ డివిజన్ టేకులపల్లిలో రూ. 40.40 లక్షల వ్యయంతో నిర్మించనున్న స్మార్ట్ డ్రైన్, కల్వర్ట్ నిర్మాణ పనులకు మంత్రి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి శంకుస్థాపన చేశారు.



### కోయగూడెంలో గ్రామ దేవతల

# విగ్రహ ప్రతిష్ట

#### పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య - లక్ష్మి



**టేకులపల్లి, మే 3, (మహా):** టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామంలో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించనున్న "గ్రామ దేవతల బొడ్రాయి, ధ్వజ స్థంభం, ఆంజనేయ స్వామి, ముత్యాలమ్మ" విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా రెండవ రోజు నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే దంపతులు " "కోరం కనకయ్య – లక్ష్మి" కాంగ్రెస్ పార్టీ నాయకులు "కోరం సురేందర్ – ఉమా" పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డి.ఎస్.పి చంద్రభాను సిఐలు లు బత్తుల సత్యనారాయణ, తాటిపాముల సురేష్ , టేకులపల్లి ఎస్సై రాజేందర్ పాల్గొన్నారు.



### ప్రజా సమస్యల పరిష్కారానికై పోరాడిన యార్లగడ్డ

**దమ్మపేట ,మే3 -మహా :** ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతూ , పరిష్కారం వైపు గొంతెత్తి ఉద్యమాలు చేసిన ఘన చరిత్ర అమరజీవి యార్లగడ్డ భాస్కరరావుకే దక్కుతుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్ అన్నారు. స్థానిక మండల కేంద్రంలో ని అమరజీవి కామ్రేడ్ యార్లగడ్డ స్థూపం వద్ద శనివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ లకు అతీతంగా సిపిఎం పార్టీ నాయకులు దొడ్డా లక్ష్మీ నారాయణ కూడా పాల్గొన్నారు.ముందుగా యార్లగడ్డ విగ్రహానికి పూలమాలలు వేసి , అమర్ హై అంటూ నినాదాలు చేశారు. నిరుపేదలకు ఇండ్ల స్థలాలను ఇప్పించిన ఘనత మండలంలో యార్లగడ్డ కే చెందుతుందని ,అనేక ప్రజా సమస్యలపై గళమెత్తి ,అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని అన్నారు. ఆయన లేని లోటు సిపిఐ పార్టీ కి తీరని లోటని సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సలీం , మండల కార్యదర్శి సుంకిపాక ధర్మ , బెజవాడ రాము , బత్తుల సాయి , సిపిఎం నాయకులు కొప్పుల శ్రీను , ఆటో యూనియన్ అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మహా పత్రిక
ANN తెలుగు

# సంప్రదాయ నాయి బ్రాహ్మణుల ఉనికి కోసం పోరాటం



**ఖమ్మం, మే 3 , మహా:** సంప్రదాయ నాయి బ్రాహ్మణుల జీవనాధారంగా ఉన్న చిన్న సెలూన్లను కార్పొరేట్ సెలూన్లు ముట్టడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవ సంఘం తరపున సంఘ అధ్యక్షుడు ఎలమందల జగదీష్ నేతృత్వంలో పెద్ద సంఖ్యలో సభ్యులు బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజును కలిసి వినతిపత్రం సమర్పించారు. వారితో మాట్లాడుతూ, "పెద్ద పెట్టుబడిదారులు శ్రేణులు కార్పొరేట్ షోరూమ్‌లుగా సెలూన్లు పెడుతున్నారు. వీటి వల్ల మేం నడుపుతున్న చిన్న షాపులు మూతపడే పరిస్థితి ఏర్పడింది. మేము పేదవారము. తరాలుగా ఈ వృత్తినే నమ్ముకొని జీవిస్తున్నాం. ఇటువంటి షోరూమ్‌లను ఖమ్మంలో అనుమతించవద్దు," అని విజ్ఞప్తి చేశారు.

## వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



**కొణిజర్ల - మహా:** గత వారం పది రోజుల నుంచి కొనుగోలు కేంద్రాల్లో వడ్ల పోసిన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యాన్ని వేంటనే కంటాలు వేసి రైతులను ఆదుకోవాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి క్రిష్ణ లు ప్రభుత్వాన్ని అధికారులను కోరారు. మండల పరిధిలోని పెద్ద మునగాల గ్రామంలో వరి ధాన్యం రైతులతో కలిసి కల్లాల్లో నిరసన వ్యక్తం చేసి రోడ్లపై ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించారు.కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకొని తేమ పేరుతో రైతుల నుంచి మిల్లర్లు నిలువునా ఐదు నుంచి పది కిలోల వరకు తరుగు తీయడంతో రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని ప్రభుత్వం అధికారులు సహకారంతోనే దోపిడి చేస్తున్నారని వారన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు మండల నాయకులు కొప్పుల కృష్ణయ్య, యారమాల మాధవరెడ్డి మంగా చెన్నారావు, జోనబోయిన అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



**ఖమ్మం - మహా:** బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి శ్రీ గంగాపురం కిషన్ రెడ్డి ఆదేశానుసారం జనగణనలో భాగంగా కులగణన నిర్వహించాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ప్రధాని మోదీ క్యాబినెట్ కు ధన్యవాదాలు తెలుపుతూ భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పిలుపుమేరకు 2వ పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వెంకటనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ చిత్రపటానికి జిల్లా బిజెపి కార్యాలయంలో పాలాభిషేకం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గెంటెల విద్యాసాగర్ , మేకల నాగేందర్ , దాసరి మధు , జ్వాలా నరసింహారావు , దొడ్డపనేని అప్పారావు , తాజ్ నూత్ భద్రం , నల్లగట్టు ప్రవీణ్ , మహేందర్ సింగ్ , కృష్ణ చారి , పాశం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## శ్రీరామ దీక్షలు విరమణ



**మహా భద్రాచలం:** భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానంలో శ్రీరామ నవమి పునర్వసు నాడు దీక్షలు చేపట్టిన శ్రీరామ దీక్షితులు, శనివారం పునర్వసు సందర్భంగా రామాలయంలో దీక్ష విరమణ చేపట్టారు. గోదావరిలో పవిత్ర స్నానాలు ఆచరించి ఇరుముడి, శ్రీరామ పాదుకలను శిరస్సుపై ధరించి మేళతాళాలు, మంగళ వాయిద్యాలు నడుమ గిరి ప్రదక్షిణ గావించారు. అనంతరం స్వామి వారికి ఇరుముడి సమర్పించి, ప్రత్యేక పూజలు చేసి దీక్షలను విరమించారు.

# కుల గణన నిర్ణయం అద్వితీయం

## కేంద్ర ప్రభుత్వానికి బీసీ వర్గాలు రుణపడి ఉంటాయి

- బిసి జెఎసి అధ్యక్షులు పాల్వంచ రామారావు
- పూలే-అంబేద్కర్ అధ్యయనవేదిక కృతజ్ఞతా సమావేశం
- ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి




**ఖమ్మం-మే3, మహా:** భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కుల గణన నిర్ణయం అద్వితీయం, అమోఘమని బీసీ జెఏసి అధ్యక్షులు పాల్వంచ రామారావు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ కేబినెట్ రాబోయే జనగణనలోనే కుల గణనను కూడా పూర్తి చేయాలని నిర్ణయించిన సందర్భంగా గత రెండు రోజులుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఓబీసీ వర్గాలు మోదీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సంబురాలు నిర్వహించుకుంటున్నాయి. అందులో భాగంగా పూలే-అంబేద్కర్ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో ఓబీసీ కులాలకు చెందిన పలువురు నేతలు మోదీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపేందుకు ఖానాపురంలోని సంఘం కార్యాలయంలో శనివారం అత్యవసరంగా సమావేశమయ్యాయి. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ దగాకోరు కాంగ్రెస్ ఓటు రాజకీయం చేస్తూ ఇంతకాలం కుల గణన ప్రస్తావన లేకుండా కుట్రపూరితంగా వ్యవహరించిందని ఆరోపించారు. బీహార్ ఎన్నికల కోసమే బీజేపీ కుల గణనను ముందుకు తెచ్చిందని ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ నేతలు ఇప్పటికే ఆరాష్ట్రంలో కుల గణన జరిగిన విషయాన్ని తెలుసుకోవాలని, నోటికొచ్చినట్లు మాటలు జారితే ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య యాదవ్, ఓబీసీ మోర్చా ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖా సత్యనారాయణ, బిజెపి సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు, పూలే-అంబేద్కర్ అధ్యయన వేదిక నాయకులు టివి.రాజు, బివి.రాఘవులు, పెరుగు వెంకట రమణ, రమేష్ పాల్గొన్నారు.

# తలసేమియాను తరిమేద్దాం: ఎంపీ




**ఖమ్మం, మే 3,మహా:** తలసేమియా అనే వ్యాధి చిన్నారుల పాలిట శాపంగా మార కూడదని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి అన్నారు. శనివారం ఖమ్మంలోని ఐఎంఏ హాల్లో తలసేమియా సికిల్ సెల్ సొసైటీ ఆధ్వర్యంలో తలసీమియా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ... 2024 డిసెంబర్ లో పార్లమెంటు సాక్షిగా తలసేమియా వ్యాధి గురించి చర్చ జరిపారని గుర్తు చేశారు. వ్యాధి నిర్మూలనకు ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక సమగ్రమైన విధానాన్ని తీసుకురావాలని ఎంపీ అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో తలసీమియా సికిల్ సెల్ సొసైటీ 4500 మంది తలసేమియ బాధితులకు చేస్తున్న అమూల్యమైన సేవలు చాలా విలువైనవని అన్నారు. తలసేమియా బాధితులకు, తలసీమయా సికిల్ సెల్ సొసైటీ కి ఎప్పుడు, ఎలాంటి అవసరం వచ్చినా తప్పకుండా అందుబాటులో ఉంటానని ఎంపీ హామీ ఇచ్చారు. తలసేమియా అనేది రాబోవు రోజుల్లో కనిపించకుండా పోవాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తలసేమియా అంతానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎంపీ రఘురాంరెడ్డి అన్నారు.

# ఉద్యోగులకు అండగా ఉంటాం

## ప్రజలు, ఉద్యోగులను కాపాడుకోవడం మా భాధ్యత

### ఉద్యోగ సంఘ నాయకులతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



ఖమ్మం - మహా: అధికారంలో ఉన్న లేకున్నా ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులే తమకు వెన్నుదన్ను అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు శనివారం ఖమ్మం లోని క్యాంపు కార్యాలయంలో తనను కలిసిన ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులనిద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారం శాశ్వతం కాదని తామెల్లపుడు ఉద్యోగుల పక్షాన ప్రజల పక్షాన ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా కృషి చేస్తామన్నారు అలాగే ఉద్యోగులను, ప్రజలను కాపాడుకోవాదం తమ బాధ్యత అన్నారు. అధికారంలోకి వచ్చినప్పటికీ తామ ప్రభుత్వం అదే పద్ధతి కొనసాగిస్తున్నామన్నారు గత పాలకులు చేసిన కొన్ని తప్పిదాలు కారణంగా ఆర్థిక వ్యవస్థ లోహాభూఇష్టంగా తయారైందని దాన్ని సవరించే క్రమంలో సమస్యల పరిష్కారం పట్ల జాప్యం జరుగుతున్న మాట వాస్తవమేనని వివరిస్తూ వాటి పరిష్కారానికి నిరంతరంగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఇంకా పెండింగ్ సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తున్నామన్నారు అలాగే కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కుల గణన కార్యక్రమం తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు దేశవ్యాప్తంగా కులగలను చేసిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం చరిత్రలో మిగిలిపోయిందని, దీనిలో మీ పాత్ర మరువలేనిదని, వెళ్లకట్టలేనిదని పేర్కొన్నారు ఇందులో భాగంగా బీసీ కులాలకు నిక్కచ్చి రిజర్వేషన్ అమలు కోసం చేపట్టిన సర్వే సత్ఫలితాలను ఇచ్చిందని ఆ మేరకు రిజర్వేషన్ అమలు ఫలాలు వారికి అందేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి అధ్యక్షతన తామంతా నిబద్ధతతో కృషి చేస్తున్నామని, అలాగే మిగిలిన కులాలకు సంబంధించి కూడా వాస్తవ లెక్కలు రాబట్టేందుకు అవసరమైన సర్వే ద్వారా పూర్తి లెక్కలు తేలాయాన్నారు. ఇందుకోసం నియమించిన ఉద్యోగులు వాస్తవాలను ప్రభుత్వం దృష్టికి తెచ్చారని వాటిని పరిశీలించిన మీదట ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందేలా రాజకీయ పదవులు పొందేలా అవసరమైన చర్యలు తీసు కుంటామని ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు దేవరకొండ సైదులు, మల్లెల రవీంద్రప్రసాద్, జడ్ ఎస్ జయపాల్ విజయకుమార్, సగుర్తి ప్రకాష్ రావు, ఎర్ర రమేష్, పర్వతపు శ్రీనివాస్, రవికుమార్, కె రుక్మారావు, ఎస్ లలిత కుమారి, ఎర్రమల శ్రీనివాస్, బుసా చంద్రశేఖర్, బిట్టా ప్రవీణ్ కుమార్, జంగం లక్ష్మణ్ రావు, వేమిశెట్టి కృష్ణారావు, బెజ్జంకి ఉపేంద్ర చారి, చెర్ల శ్రీనివాస్, ఎస్ కె సైదులు, కందుల విజయ్, దామల్ల వెంకటేశ్వర్లు, బందెల లలిత, కామల్ల రవితేజ, సందీప్ పాల్గొన్నారు.

## పల్లెలాభివృద్దే ప్రధాన లక్ష్యం: భట్టి



ముదిగొండ, మే 3, మహా: పల్లెలాభివృద్దే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖా మంత్రి భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. శనివారం ముదిగొండ మండలంలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన లు చేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి బాణాపురం గ్రామం ఎస్సీ కాలనీ నుంచి మంగాపురం తండా గ్రామం వరకు 8 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న బీటీ రోడ్డు పనులకు, నాచెపల్లి గ్రామం నుంచి బాణాపురం తండా వరకు ఆరు కోట్ల 70 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న ఆర్ అండ్ బి బిటి రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. ముదిగొండ మండల కేంద్రంలో రూ. 22 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 50 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి, మండలంలోని 27 గ్రామాల్లో రూ. 4 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న 84 అంతర్గత రోడ్ల పనులకు, రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న పాల శీతలీకరణ కేంద్ర ప్రహారీగోడ నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, మండల ప్రత్యేక అధికారిణి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, పంచాయతీ రాజ్ ఇఇ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్కౌంటర్‌లో మావోయిస్టు మృతి

మహా భద్రాచలం: చతిస్గడ్ శోభా పోలీస్‌స్టేషన్ పరిధిలోని గరియాబంద్ అడవులలో మావోలకు, భద్రతా బలగాలకు జరిగిన ఎదురు కాల్పులలో ఒక మావోయిస్టు మృతి చెందాడు. కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా బలగాలకు మావోయిస్టు లు తారస పడటంతో ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. కాల్పుల అనంతరం మావోయిస్టు మృతదేహంతో పాటు ఆయుధాలు లభ్యం అయినట్లు అధికారులు పేర్కొన్నారు.

## ఘనంగా ఐఎన్టీయూసీ ఆవిర్భావ వేడుకలు



ఖమ్మం మే 3, మహా: ఐఎన్టీయుసీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా మరియు నగర సంఘం అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుంచి సంజీవరెడ్డి భవనం వరకు భారీ ర్యాలీ ని జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర జెండా ఊపి ప్రారంభించారు. తదుపరి జిల్లా కాంగ్రెస్ ఆఫీస్ లో జెండా ఆవిష్కరణ చేసి కేకు కట్ చేసి కార్మికులందరినీ ఈ పండుగని విజయవంతం గా నిర్వహించారు. మే డే సందర్భంగా శ్రామిక్, శ్రమ శక్తి అవార్డు గ్రహీతలైనా ఖమ్మం జిల్లా నాయకులు కొత్త సీతారాములుని మిషన్ భగీరథ రాష్ట్ర అధ్యక్షులు రాములుని, వలాల ఉపేందర్ (327) యూనియన్ నుండి, అంగన్వాడీ ఆశా వర్కర్ రాష్ట్ర నాయకురాళ్ళు అయిన విజయ, కరుణ, భవాని లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథులుగా కొత్త సీతారాములు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర చౌదరి, పమ్మి వెంకటేశ్వరరావు, మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొండా పద్మ, పార్లమెంటరీ ఆటో యూనియన్ అధ్యక్షులు పాల్వంచ కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న 26 విభాగాల నాయకులు కార్మికులందరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేశారు.

## అన్ని ప్రాంతాల అభివృద్ధినే లక్ష్యం



ఖమ్మం, మే 3, మహా: అన్ని ప్రాంతాల అభివృద్ధినే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని 7వ డివిజన్ లో వరద కాలువ నిర్మాణానికి, 49వ డివిజన్ లో రూ. 50 లక్షలతో డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా సభల్లో.. మంత్రి తుమ్మల, ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళికా ప్రకారం.. విశాలమైన రోడ్లు, మెరుగైన డ్రైనేజీల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. తమ ప్రాంతాల్లోని ప్రజలంతా.. ఇలాంటి అభివృద్ధి పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆయా కార్యక్రమాల్లో.. మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, మాజీ మేయర్ డాక్టర్ పాపాలాల్, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, దొంగల సత్యనారాయణ, జిల్లా నాయకులు సాధు రమేష్ రెడ్డి, కమర్తపు మురళి, కొప్పుల చంద్రశేఖర్, దీపక్ చౌదరి, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెంలో ఎమ్మెల్సీ తాతా మధు పర్యటన



తిరుమలాయపాలెం, మే 3, మహా: తిరుమలాయపాలెం మండలం నాయకులతో కలిసి వివిధ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ రావు శనివారం పర్యటించారు.
తిరుమలాయపాలెం మండలం చంద్రుతండా గ్రామ మాజీ సర్పంచ్ బోడా మంచ నాయక్ తండ్రి గారు కొన్ని రోజుల క్రితం మరణించగా, వారి స్వగృహంలో చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఇస్లావత్ తండా లో ఇస్లావత్ కిషన్ కుమార్తె వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ చావ వేణుగోపాల కృష్ణ, తిరుమలాయపాలెం మండల పార్టీ అధ్యక్షులు బాషబోయిన వీరన్న, ఉపాధ్యక్షులు ఆర్మీ రవి, మైనార్టీ మండల అధ్యక్షులు చాంద్ పాషా, నాయకులు కృష్ణ, మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు బోడా రవి తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో అన్నదాతలకు తీవ్ర నష్టం



**ఖమ్మం, మే 3, మహా:** ఇటీవల కురిసిన అకాల వర్షాల వలన రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆకస్మికంగా వర్షాల వలన గ్రామాలలో రోడ్లపైన ఆరబోసిన ధాన్యం రాసులు తూకం వేసిన ధాన్యం బస్తాలు వర్షానికి తడిచి ముద్ద అయిపోయాయని తెలిపారు. ప్రభుత్వం సరైన సమయానికి ధాన్యం కొనుగోళ్ళు జరపకపోవటం వల్లనే ఈ పరిస్థితి నెలకొందని నున్నా విమర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న నిర్లక్ష్య వైఖరి వలన రైతాంగం అన్యాయంగా నష్టపోతున్న పరిస్థితి కనిపిస్తుందని, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆలస్యం అవడం వలన ఈ అకాల వర్షానికి ధాన్యం తడిచి ముద్ద అయిపోయిందని రోడ్లపైన ఆరబోసిన ధాన్యాన్ని కాపాడుకొనేందుకు కూడా రైతులకు టార్పలిన్ దొరకని పరిస్థితి నెలకొందని, రైతులు ఆందోళన వ్యక్తం చేశారని తెలిపారు. తూకం వేసిన ధాన్యం బస్తాలను కొందరు రైతులు తమకు దొరికిన పట్టాలతో తడిచిన ధాన్యం బస్తాలను కాపాడుకొనేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లపైన ఆరబోసిన ధాన్యంలో చేరిన వర్షం నీరును బయటకు పంపి తడిచిన ధాన్యాన్ని కాపాడుకొనేందుకు మరికొందరు రైతులు చేస్తున్నారని తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని కోరారు. తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని కోరారు. పంట సరిగ్గా ఎండలేదని క్వింటాకు 6, 7 కేజీలు తరుగు తీస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంటాలు అయిన నాటికి సంబంధించి బోనస్‌లు కూడా ఇవ్వలేదని తెలిపారు. అదే విధంగా అకాల వర్షాల కారణంగా మొక్కజొన్న పంట, బొప్పాయి, మామిడి తోటలు విపరీతంగా నష్టపోయాయని, ఆ పంటలకు నష్ట పరిహారం ప్రకటించి వెంటనే రైతులకు చెల్లించాలని నున్నా నాగేశ్వరరావు తన ప్రకటనలో కోరారు.




# దళితులపై మతోన్మాద దాడులను ఖండించాలి

## ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దోషులకు కఠిన శిక్ష వేయాలి

### డా. కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ

**ఖమ్మం,మహా:** తెలంగాణలో దళితులపై జరుగుతున్న మతపరమైన దాడులను ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ అన్నారు. ఖమ్మంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం వేచరేణి గ్రామం ఎల్లాదాస్ నగర్‌లో బేడ బుడగ జంగం ఉపకులానికి చెందిన ఉపిది అజయ్ అనే యువ దళితుడు ఆంజనేయ స్వామి దేవాలయంలోకి వెళ్లి దండం పెట్టుకున్నాడు. దీనిని మత ఉద్రిక్తతగా మలచిన కొంతమంది మతోన్మాదులు అతడిపై దారుణంగా దాడి చేశారు. బట్టలు విప్పించి వీధుల్లో తిప్పుతూ, ఆలయం ముందు కట్టేసి కొట్టి, అసభ్య పదాలతో హింసించారని వివరించారు. ఈ అమానుష ఘటనపై స్పందించిన డా. శ్రీనివాస్ మాదిగ, దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ అట్రాసిటీ చట్టం ప్రకారం వెంటనే కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. రాష్ట్రంలో మత విద్వేషాలకు తావు లేకుండా చూడాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం దళితులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ మాదిగ, బేడ బుడగ జంగం జిల్లా అధ్యక్షుడు చిన్నగంగయ్య, దక్కలి హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గౌరవరపు డేవిడ్ రాజు, ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు లంక వెంకటేశ్వర్లు, ఇతర నేతలు పాల్గొన్నారు. రాష్ట్రంలో కొంతమంది మతాన్ని ముసుగుగా ధరించి దళితులపై ఉత్తర భారతదేశంలోనివారి తరహాలో దాడులు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దళిత సంఘాలు ఐక్యంగా పోరాడి ఇటువంటి దాడులను అరికట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎంహెచ్డీ జిల్లా నాయకులు జంగం వెంకయ్య, కుక్కల కృష్ణ, బచ్చలకూరి శ్రీనివాసరావు, పొంగు వెంకటేశ్వర్లు, పుల్లూరి శ్రీనివాస్, తగరం నాగరాజు, తగరం శ్రీహర్ష, తగరం వెంకటేశ్వర్లు, తగరం సత్యం, పుల్లూరి గౌతమ్, తగరం ఉపేందర్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన భట్టి

**ముదిగొండ మే 03 మహా:** మండలపరిధిలో వల్లభిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ బిచ్చాల బిక్షం కూతురు సముద్ర వివాహముకు శనివారం హాజరై రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,గిడ్డింగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ రాయల నాగేశ్వరరావు,నాయకులు మొక్క శేఖర్ గౌడ్, పిల్లుట్ల రాఘవ,ఎనికి జానకిరామయ్య,సురుగు వెంకటేశ్వర్లు, ఆవుల అప్పిరెడ్డి, మరికంటి బాబు, కందిమల్ల రామదాసు, మడుపల్లి భాస్కర్ చిలకల రామకృష్ణ పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎం భట్టి సుడిగాలి పర్యటన



**ముదిగొండ మే 03 మహా:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక,ఇంధన శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క మండలంలో మల్లన్నపాలెం, బాణాపురం,వల్లభి,చిరుమర్రి ముదిగొండ గ్రామాలలో శనివారం సుడిగాలిలా పర్యటించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. బాణాపురం గ్రామ ఎస్సీ కాలనీ నుంచి నేలకొండపల్లి మండలం మంగాపురం తండా గ్రామం వరకు 8 కోట్ల 50 లక్షలతో నిర్మాణం చేయనున్న బీటీ రోడ్డు పనులకు,బాణాపురం తండా నుండి నాచేపల్లి గ్రామం వరకు ఆరు కోట్ల 70 లక్షలతో నిర్మాణం చేయనున్న ఆర్అండ్బి బిటి రోడ్డు పనులకు,ముదిగొండ మండల కేంద్రంలో రూ. 22 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 50 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నూతన భవన నిర్మాణానికి,మండలంలోని 27 గ్రామాల్లో రూ.4 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న 84 అంతర్గత రోడ్ల పనులకు,రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న పాల శీతలీకరణ కేంద్ర ప్రహరీగోడ నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి భట్టి శంకుస్థాపనలు చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,అదనపు జిల్లా కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి,మండల ప్రత్యేక అధికారిణి,గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా బి కళావతి బాయి, వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు.

## కులగణనతో దేశంలో సామాజిక ఐక్యత బలపడుతుంది

**కూసుమంచి, మే 3, మహా:** భారతదేశ వ్యాప్తంగా జనగణన తో పాటే కుల గణనను చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ,అచ్చంపేట పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో కూసుమంచి మండల కేంద్రంలో బిజెపి నాయకులు మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ బిజెపి అధ్యక్షులు పుణ్యవతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా కూసుమంచి మండలం ఇంచార్జ్ రేఖ సత్యనారాయణ, పాలేరు ఇంచార్జి నున్న రవికుమార్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు కులగణనను చేపట్టాలని మోడీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. పారదర్శకతతో దేశవ్యాప్తంగా కులగణన చేయడం ద్వారా రాజకీయ ప్రయోజనాలకంటే సామాజిక అభివృద్ధికే పెద్దపీట వేస్తున్నట్టు ప్రకటించింది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు వారి స్వార్ధ రాజకీయ కారణాలతో కులాల లెక్కలు తీశాయి. ఇలాంటి వాటితో సమాజంలో సందేహాలు చాలా ఉంటాయి. కానీ మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండాలన్న లక్ష్యమే ధ్యేయంగా కులగణను చేపట్టడం జరుగుతుంది. కులగణనకు కాంగ్రెస్ తొలినుంచీ వ్యతిరేకం .బిజెపి ప్రభుత్వం జరిపే జన, కులగణనతో దేశం పటిష్ఠంగా మారుతుంది.ఏ వర్గాన్నీ నొప్పించకుండా 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోటాను మేం తీసుకొచ్చాం అదేవిధంగా అందరికీ న్యాయం జరిగేలా కుల గణన ఉంటుంది అని కేంద్ర సమాచార మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పడం జరిగింది అన్నారు.

# కొత్తగూడెం జిల్లాలో మాజీ ఎంపీ నామ విస్తృత పర్యటన

**కొత్తగూడెం, మే 3, మహా:** బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విస్తృతగా పర్యటించారు ఈ పర్యటనలో భాగంగా మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వరరావు, మెచ్చా నాగేశ్వరరావు లతో కలసి పలు కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. ముందుగా కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ లో మాజీ మంత్రి వర్యులు వనమా వెంకటేశ్వరరావు నివాసానికి వెళ్లిన ఆయనకు వనమా పుష్పాగుచ్ఛం ఇచ్చి, శాలువ తో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అక్కడ నుండి పాల్వంచ రూరల్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పూసల విశ్వనాథం కుమారుడు సాయి చరణ్ వివాహం సాయి రుచిత తో ఇటీవల జరగగా పాండురంగాపురం గ్రామంలోని వారి నివాసానికి వనమా వెంకటేశ్వరరావు తో కలసి వెళ్లి నూతన వధూవరులు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు అలానే పాల్వంచ పట్టణం, ఇందిరా నగర్ కాలనీ వాస్తవ్యులు మాలంపాటి గోవిందరావు మాతృమూర్తి



పాపమ్మ ఇటీవల మరణించారు కాగా శనివారం నాడు జరిగిన పాపమ్మ దశదిన కర్మకు హాజరై పాపమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం అశ్వారావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డి పల్లి మండలం లో స్థానిక మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వరరావు లతో కలసి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరరావు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు ముందుగా అబ్బుగూడెం గ్రామానికి చెందిన పైడిమర్ల శ్రీనివాసరెడ్డి కుమారుడు సాయి తేజ రెడ్డి వివాహం వేంసూరు మండలం చోడవరం గ్రామానికి చెందిన అలు చెన్నారెడ్డి సరితల కుమార్తె లక్ష్మితో ఇటీవల జరగగా వారి నివాసానికి వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమాల్లో ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు, మంతపురి రాజు గౌడ్, మల్లెల శ్రీరామ్ మూర్తి, కొట్టే వెంకటేశ్వర్లు, తాళ్లూరి జీవన్ కుమార్, మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి, వగ్గేల పూజ, మోరంపూడి అప్పారావు, భారత రాంబాబు, సురా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో

**ఖమ్మం, మే 3, మహా:** ఖమ్మం నగరంలోని ప్రధాన రహదారి గుంతలమయంగా మారిందని వెంటనే వాటిని పూడ్చి ప్రజల –ఇబ్బందులను తొలగించాలని సిపిఐ నగర కార్యదర్శి ఎస్కె జానిమియా తెలిపారు. రహదారికి మరమ్మతులు నిర్వహించాలని –శనివారం సిపిఐ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని మమత రోడ్డు కొత్తగూడెం క్రాస్ రోడ్డు వద్ద సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జానిమియా మాట్లాడుతూ నిత్యం వందలాది వాహనాలు తిరిగే ఈ ప్రధాన రహదారి గుంతలమయంగా మారిందన్నారు. చినుకుపడిందంటే ఆ ప్రాంత మంత చిత్తడిగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు –పడుతున్నారని ఆయన తెలిపారు. ప్రతి రోజు అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ దారి వెంబడి ప్రయాణిస్తున్న ప్రజలు, వాహనదారుల ఇబ్బందులు మాత్రం గుర్తించడం లేదని ఆయన ఆరోపించారు. మూడు రహదారుల కూడలి సెంటరైనా ఈ ప్రాంతంలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులను తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ రహదారి లో వెళ్లాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. వెంటనే గుంతలు పూడ్చి ప్రజల ఇబ్బందులను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి పగడాల మల్లేష్, నాయకులు వరద నర్సింహారావు, మాలకొండయ్య, మాడుగుల –నాగేశ్వరరావు, సిద్ధి శ్రీనివాసరావు, కారం సామెలు, శీలం నాగేశ్వరరావు, రామకృష్ణ, శ్రీరాం, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



## మున్నేరు భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించండి

**ఖమ్మం మే 3, మహా:** ఖమ్మం మున్నేరు భూ నిర్వాసితులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని అప్పటివరకు పనులు చేపట్టరాదని స్టే విధిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని మున్నేరు భూ నిర్వాసితుల ఐక్యవేదిక కన్వీనర్ అల్లిక వెంకటేశ్వరరావు తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత రెండు దపాలుగా ఖమ్మం మున్నేరుకు పెద్ద ఎత్తున వరద నీరు వచ్చిందని, ప్రకాష్ నగర్ బ్రిడ్జి వద్ద పది అడుగుల మేర చెక్ డ్యాం కట్టడం వల్ల వరద నీరు బ్యాక్ కు ప్రవహించి అనేక నివాస గృహాల్లో కి నీరు వచ్చి చేరిందని తెలిపారు.



## ఖమ్మం ఎంపీకి నాయి బ్రాహ్మణ సేవా సంఘం వినతి

**ఖమ్మం, మే 3, మహా:** తమ కులవృత్తిని కాపాడుకునేందుకు ప్రభుత్వ పరంగా సహకారం అందించాలని కోరుతూ.. నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక బాధ్యులు శనివారం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయానికి వచ్చి.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేశారు. కార్పొరేట్ శక్తుల వారు.. తమ ఉపాధిని దెబ్బతీసేలా సెలూన్ షాపులను ఏర్పాటు చేసుకుంటున్నారని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ దృష్టికి తీసుకెళ్తానని.. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## చింతనిప్పు నరసింహారావుకు ఎంపీ ఆర్ఆర్ఆర్ పరామర్శ

**ఖమ్మం, మే3, మహా :** పెనుబల్లి మండలం గణేష్ పాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చింతనిప్పు నరసింహారావును ఖమ్మం పార్లమెంటు సభ్యులు రఘురాం రెడ్డి శనివారం పరామర్శించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎంపీ ఖమ్మంలోని నర సింహా రావు ఇంటికి వెళ్లి ఆయన్ను పరామ ర్శించారు. శస్త్ర చికిత్స జరిగిన తీరు, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పూర్తి విశ్రాంతి తీసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పైడిపల్లి సత్యనారాయణ, చింతనిప్పు కృష్ణ చైతన్య, కొప్పుల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## యువశక్తిని నిర్వీర్యం చేస్తున్న పాలకులు

**ఖమ్మం,మే 3, మహా:** దేశ జనాభాలో సగ భాగం కలిగిన యువశక్తిని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని అఖిల భారత యువజన –సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ ఆరోపించారు. ప్రపంచ దేశాలు యువశక్తిని వినియోగించుకుని –పురోగమిస్తుంటే భారతదేశం మాత్రం తిరోగమనంలో ఉందని ఆయన తెలిపారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 66వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఏఐవైఎఫ్ పతాకాన్ని రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ యువశక్తిని అతిపెద్ద మానవ వనరుగా ఉపయోగించుకోవాల్సిన పాలకులు పట్టించుకోవడం లేదని ఆయన తెలిపారు. యేటా రెండు కోట్ల ఉద్యోగాలను కల్పిస్తామని –అధికారంలోకి వచ్చిన మోడీ ఉద్యోగాలు కల్పించక పోగా ఉపాధి రంగాన్ని నిర్వీర్యం చేసి దేశాన్ని కార్పొరేట్లకు తాకట్టు పెడుతున్నారన్నారు. ఉద్యోగం లేని వారు ఒక రకమైన ఇబ్బందులు పడుతుంటే ఉద్యోగాల్లో ఉన్న వారికి సైతం భద్రత కరువైందన్నారు. ఉపాధి అవకాశాల కోసం అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ –రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. ఉద్యోగమా లేదా జైలా అని తేల్చుకునే రీతిలో ఉద్యమించనున్నామన్నారు. జాబ్ ఆర్ జైల్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువకులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# అంతరాష్ట్ర దొంగలు అరెస్ట్



**సత్తుపల్లి, మహా:** ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో తరచూ దొంగతనాలు పాల్పడుతున్న దేవరకొండ రాంబాబు, బొమ్మల విజయ్ లను శనివారం సత్తుపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం స్థానిక సీఐ కిరణ్ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారికి సంభందించిన వివరాలను వెల్లడించారు. పట్టణ పరిధిలోని మెట్ట ఆంజనేయ స్వామి గుడి వద్ద శనివారం ఎస్సై దేవేందర్ వాహనాలను తనిఖీ చేస్తుండగా తనిఖీ చేస్తుండగా ఆటోలో ప్రయాణిస్తున్న రాంబాబు, విజయ్ పోలీసులను చూసి పారిపోతున్నారు. వారిని పట్టుకుని విచారించగా జిల్లాలో, ఆంధ్రాలో పలు నేరాల్లో జైలుకు వెళ్లి వచ్చిన రాంబాబు పై సుమారు 50 కేసులు, విజయ్ పై 15 కేసులు ఉన్నాయని 6 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించారని సీఐ తెలిపారు. శనివారం స్థానిక స్థానిక కోర్టుకు హాజరు పరిచి రిమాండ్ కు పంపినట్లు సిఐ కిరణ్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో కాకర్లపల్లి వాసి మృతి



**సత్తుపల్లి, మహా:** మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పరిమి శ్రీనివాసరావు శ్రీలతల కుమారుడు పరిమి హేమంత్ (24) కర్ణాటక రాష్ట్రం, చిందాసి మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అక్కడి ఓ ప్రైవేట్ కంపెనీలో ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న హేమంత్ శుక్రవారం సాయంత్రం విధులు ముగించుకొని తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఎదురుగా వస్తున్న కారు అతివేగంగా ఢీకొనటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కుమారునీ మరణ వార్త వినగానే కుటుంబ సభ్యులు ఉప్పకూలిపోయారు. శనివారం రాత్రికి మృతదేహం కాకర్లపల్లి గ్రామానికి చేరనున్నట్లు బందువులు తెలిపారు.

# ఇంకుడుగుంత తవ్విన కలెక్టర్



**భద్రాద్రి కొత్తగూడెం, మే 3 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పలుగు పారా పట్టి ఇంకుడు గుంత తవ్వారు. శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బూర్గంపాడు మండలం బూర్గంపాడులో గల తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా జల్ సచెయ్ జెన్ భాగీ దారిలో ప్రతి ప్రభుత్వ కార్యాలయం, వసతి గృహాలు, ఆసుపత్రులు మరియు పాఠశాలల ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని చెప్పడమే కాకుండా వెంటనే పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణానికి పలుగు పారా పట్టి స్వయంగా కలెక్టర్ ఇంకుడు గుంతని తవ్వడం ప్రారంభించారు కలెక్టర్ వెంట ఉన్న స్థానిక సంస్థలు కలెక్టర్ విద్యా చందన మరియు అధికారులు తట్టలతో మట్టి ఎత్తిపోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇంకుడు గుంతల నిర్మాణానికి వేసవినే మంచి తరుణం అని, ఈ కాలంలో తవ్వకుంటే.. వర్షాకాలం నాటికి నీటిని భూమిలోకి ఇంకించవచ్చు. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ పట్టణాలు, గ్రామాల్లో ఇంట్లో ఇంకుడుగుంత తవ్వుకుంటే మంచిది అని అన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు రాలేదని వాటర్ టాంక్ ఎక్కిన గ్రామస్థులు



**భద్రాద్రి కొత్తగూడెం మే 3 (మహా ):** తెలుగు వెలుగు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాలో తమ పేర్లు లేవని ఏడుగురు వ్యక్తులు వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటన జూలూరు పాడు మండలం బేతాళ పాడు గ్రామ పంచాయతీ రేగళ్ల తండా లో చోటు చేసుకుంది. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల జాబితా విడుదల కాగా అందులో తమ పేర్లు లేవని గ్రామానికి చెందినబాణోత్ కళ్యాణ్, దారావత్ నాగమణి,దారావత్ నర్సింహారావు, దారవత్ బాలు,చౌడం వెంకటేశ్వర్లు, బాణోత్ కవిత, బాణోత్ సునీత బాణోత్ బిందులు. నిరసన వ్యక్తం చేస్తూ వాటర్ ట్యాంక్ ఎక్కడంతో గ్రామస్తులంతా ఆందోళన చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు, గ్రామస్తులు నచ్చజెప్పడంతో సదరు వ్యక్తులుకిందికి దిగారు.



# పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

## కోటి 5 లక్షలు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, మహా:** బూర్గంపాడు మండల కేంద్రం లోని తహశీల్దార్ కార్యాలయంలో 105 లబ్ధిదారులకు ఒక కోటి 5 లక్షల12వేల 180 రూపాయల విలువ గల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ%ొ% సబ్బండ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు, బూర్గంపాడు మండలానికి కోట్ల నిధులు సమకూర్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని, పేద ప్రజల శ్రేయస్సు కొరకే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం,గ్యాస్ సబ్సిడీ, రైతు రుణమాఫీ, సన్న బియ్యం, సన్న ధాన్యం పంటకు రూ, 500 ల బోనస్, ఇలా అనేక పథకాలను అమలు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలియజేశారు,అదేవిధంగా వేసవి ఎండలు తీవ్రంగా ఉన్నాయని, ప్రజలు జాగ్రత్తలు తీసుకొని తీవ్ర ఎండలకు బయట తిరగొద్దని ఆయన కోరారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎ డి ఎ తాతారావు , బూర్గంపాడు ఎమ్మార్వో ముజాహిద్,ఎంపీడీఓ జమలరెడ్డి,బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.





# గిరిజన యువతకు వెల్డింగ్‌పై ప్రత్యేక శిక్షణ



**భద్రాద్రి కొత్తగూడెం, మే 3 (మహా):** గతంలో ఐ.టి.ఐ. వెల్డింగ్ ట్రేడ్‌లో శిక్షణ పొంది, ప్రస్తుతం వెల్డింగ్‌ను జీవనోపాధిగా ఎంచుకున్న జిల్లాలోని వివిధ మండలాల 20 మంది గిరిజన యువతకు, రుద్రంపూర్‌లోని ఐ.టి.ఐ. కాలేజీలో ఒక నెలపాటు బెడ్స్, టేబుల్స్, ఆఫీస్ చైర్స్ తయారీపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణ స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ (ఎస్ సి ఎ) స్కీం ద్వారా అమలు చేయబడుతోంది. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శనివారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, “జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు మరియు హాస్టళ్లకు అవసరమైన పర్నిచర్‌ను ఇప్పటివరకు ఇతర జిల్లాల నుంచి తెప్పించేవారు. ఇకపై ఈ అవసరాలను స్థానికంగా శిక్షణ పొందిన యువత ద్వారానే తీర్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ట్యాంకు పైనుండి కిందికి దిగకుండా విధులకు ఆటంకం కలిగించారని, సదరు వ్యక్తులపై చర్య కొరకు బేతలపాడు పంచాయతీ సెక్రెటరీ షేక్ ఇస్మాయిల్ ఫిర్యాదు ఇవ్వగా జూలూరుపాడు ఎస్.ఐ రవి కేసు నమోదు చేశారు.

# రెసిడెన్షియల్ స్కూల్స్ దేశానికి రోల్ మోడల్

**బోనకల్,ఖమ్మం-మహా:** దేశం గర్వించే స్థాయిలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయలు మంజూరు చేసిందని వెల్లడించారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి శనివారం భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అద్భుతమైన మేదస్సుతో సమాజానికి మానవ వనరులను అందించాలన్నదే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉద్దేశం అన్నారు. సాన పట్టిన వజ్రాల్లాగా తయారుచేసి ప్రపంచానికి జ్ఞానాన్ని అందించే విధంగా విద్యా బుద్ధులు చెప్పే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ని డిజైన్ చేయడం జరిగిందని వివరించారు. ప్రజా ప్రభుత్వ ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మాదిరిగా దేశంలో ఎక్కడ కూడా ఇలాంటి స్కూల్స్ లేవన్నారు. గత దశాబ్ద కాలంగా బిఆర్ఎస్ కబంధ హస్తాలలో కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధికి దూరమైందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సకల



సదుపాయాలతో కూడిన విద్యా, వైద్యం అందించడానికి ముందుకు వెళ్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బ్రాండ్ గా యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసుకొని రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా బోధన అద్భుత ప్రజ్ఞ పాఠావాలతో ప్రపంచంతో పోటీపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామమని ప్రజా ప్రభుత్వం ప్రకటన చేసినప్పుడు ఇది సాధ్యమేనా? అంటూ టిఆర్ఎస్ హాస్యస్పదం చేసిందని, ఎల్కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని ప్రకటన (టిఆర్ఎస్) మేము చేసినట్లుగానే ఇది కాగితాలకే పరిమితం అవుతుందని టిఆర్ఎస్ భావించిందన్నారు. చిత్తశుద్ధి, సంకల్ప బలంతో ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్రవ్యాప్తంగా 58 రెసిడెన్షియల్ స్కూల్స్ ను మొదటి సంవత్సరంలోనే మంజూరు చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ రావడంతో పిల్లల భవిష్యత్తే మా బాధ్యతగా భావించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యావత్తు మంత్రిమండలి సమిష్టిగా ఆలోచన చేసి అదనంగా మరో 47 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను మంజూరు చేశామని వెల్లడించారు.

## ఆలుబాకలో అక్రమంగా గ్రావెల్ త్రవ్వకాలు

**వెంకటాపురం మహా:** ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండలం ఆలుబాకలో ఎటు వంటి ప్రభుత్వ అనుమ తులు లేకుండా అక్రమంగా గ్రావెల్ తవ్వకాలను ఇసుక మాఫియా తవ్వుతూ రెచ్చిపో తుందని గ్రామ స్తులు ఆరోపిస్తున్నారు. ప్రభు త్వానికి రావలసిన రాయ ల్టీకి గండి కొడుతూ వందలాది టిప్పర్ల గ్రావెల్ ను ఇసుక మాఫి య తరలించుకు పోతున్నా అధికారులు కన్నెత్తి చూడడం లేదని గ్రామస్తులు బాహాటంగా చర్చించుకుంటున్నారు.



ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక మాఫియా, అక్రమ గ్రావెల్ త్రవ్వకాలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఉన్నతాధికారులకు గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**భద్రాద్రి కొత్తగూడెం, మే 3 (మహా):** ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున,ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ . శనివారం ఒక ప్రకటనలో



తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐ డి ఓ సి కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. వడ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, మద్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల మద్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు తెలిపారు.ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో వడ దెబ్బలు, ఇతర సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. వడదెబ్బ తగిలిన వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎండాకాలంలో నిలిపి ఉన్న వాహనాలలో పిల్లలు పెంపుడు జంతువులను వదల వద్దని, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు వంట నివారించాలని, ఎండలలో పనిచేయవద్దని ఆల్కహాల్ ,టీ, కాఫీ, స్వీట్స్ చల్లని డ్రింక్స్ తీసుకోవద్దని , చెప్పులు లేకుండా బయట నడవవద్దని అన్నారు. అలాగే చిన్నారులు, వయోవృద్దులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతి రోజు సరిపడ నీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు లేదా టోపిని దరించాలని, ద్వి చక్రవాహనాల పై సుదూర ప్రయాణాలు చేయకూడదని సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

## గురుప్రసాద్ మృతిపట్ల కొత్తగూడెం బార్ సంతాపం

**భద్రాద్రి కొత్తగూడెం మే 3 (మహా):** సీనియర్ న్యాయవాది, కమ్యూనిస్టు భావజాలానికి నిబద్ధుడైన ఆళ్ల గురు ప్రసాద్ రావు శనివారం ఉదయం విశాఖపట్నంలో పరమపదించారు. ఆయన మృతిపట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయవాదుల



సంఘం తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. వారి మృతికి సంతాపంగా శనివారం ఉదయం ఉదయం జిల్లా కోర్టు హాల్లో ఫుల్ కోర్ట్ రిఫరెన్స్ను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షతన, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి పి. వసంత్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి పి. వసంత్ మాట్లాడుతూ, గురు ప్రసాద్ రావు అనేకమందికి ఉచితంగా న్యాయసేవలు అందించి, కొత్తగూడెం న్యాయవాద వృత్తిలో తనదైన స్థానం సంపాదించుకున్న గొప్ప న్యాయవాది. అటువంటి వ్యక్తిని కోల్పోవడం న్యాయవ్యవస్థకు తీరనిలోటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు ఎస్. సరిత, కె. కిరణ్ కుమార్, సుచరిత, కె. సాయి శ్రీ, బి. రవికుమార్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లులు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఐదవ షెడ్యూల్డ్ భూభాగంలో యుద్ధం ఆగదా

పచ్చని అడవిలో ప్రశాంతంగా జీవన సాగిస్తున్న అడవి బిడ్డల ప్రకృతి లో ఏనాడైనా ఊహించారో, ఊహించలేదో పగటికీ, రాత్రికి తేడాలేదు, గూడెం చుట్టూ ఎటున వైపు నుండి ఇనుప బుట్ల కవాతులు, బాంబుల మోతలతో గుండెను అర చేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్న ఆదివాసుల జీవన విధానం దాని పేరు ఆపరేషన్, గత కొంతకాలంగా భారతదేశ చిత్రపటంలో దక్కన్ పీఠభూమిపై ఐదవ షెడ్యూల్ భూభాగంలో భారత పాలకులు ఆదివాసి సమాజంపై మావోయిస్టుల అంతం చేయుటకై ఆదివాసులపై యుద్ధం చేస్తున్నారు, రాజ్యాంగంలో ఆర్టికల్ 244 (1) షెడ్యూల్డ్ ప్రాంత నిబంధన ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో (5%ూ%) ద్వారా స్థానిక రాష్ట్రాల గవర్నర్ వద్దనుండి రాష్ట్రపతి కోరినప్పుడల్లా ఆ రాష్ట్ర పరిపాలన నివేదిక పరిశీలించాల్సి ఉంటుంది ఆయా ప్రాంతాలలో గిరిజన తెగలకు సమస్యలు ఉన్న శాంతి భద్రతలకు ఆటంకం కలిగిన ఆదివాసులకు ఎటువంటి సమస్య ఏర్పడిన అటువంటి పరిస్థితులపై పూర్తిగా రాష్ట్రపతి జోక్యం తీసుకొని నివేదిక తీసుకోవాల్సి ఉంటుంది దండకారణ్యం అంత పెద్ద ఎత్తున,నరమేధం జరుగుతా ఉంటే ఇంతవరకు స్పందించకపోవడం ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది ఐదవ షెడ్యూల్ భూభాగంలోని తెలంగాణ ఛత్తీస్గఢ్ ఒడిస్సా,మహారాష్ట్ర,జార?ండ్,మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో రాష్ట్రపతి జోక్యంతో ఇప్పటికైనా సైనిక బలగాలను వెనుక్కు తీసుకురావాలని ఆదివాసీ సంఘాల డిమాండ్ చేస్తున్నాయి